
ఈ నెల 30న జరిగే తన వివాహానికి రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న సినీ నటుడు నారా రోహిత్


పంజాబ్‌లో జరిగే 350వ "గురుపురబ్" ఉత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందించిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్, ప్రతినిధుల బృందం.


రాజేంద్రనగర్‌లో శాంతా బయోటెక్ ఛైర్మెన్ వరప్రసాద్ రెడ్డి మనుమరాలు శృతి వివాహ వేడుకకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.


హైటెక్స్‌లో ఎమ్మెల్సీ సీహెచ్.అంజిరెడ్డి కుమారుడు అనిష్‌రెడ్డి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


హిమాయత్ సాగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే. మహేందర్ రెడ్డి కుమారుడు విపుల్ రెడ్డి వివాహ వేడుకకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.

కొత్త ఐటీ రూల్స్‌పై ఆందోళనలు

ఉన్నతస్థాయి ప్రభుత్వ, పోలీసు ఆఫీసర్లకు అధికారాలు

సోషల్ మీడియా కంటెంట్ తొలగింపు ఆదేశాలు వారి చేతుల్లోనే

నవంబర్ 15 నుంచి అమల్లోకి

డిజిటల్ హక్కుల కార్యకర్తలు, న్యాయ నిపుణుల నుంచి విమర్శలు



న్యూఢిల్లీ : భారత ప్రభుత్వం ఇటీవల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రూల్స్‌లో మార్పులు చేసింది. ఇటీవలే కొత్త నిబంధనలను నోటిఫై చేసింది. ఇప్పుడు సోషల్ మీడియాలో లేదా ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలోని కంటెంట్‌ను తొలగించాలంటూ ఆదేశాలివ్వడానికి కేవలం ఉన్నతస్థాయి ప్రభుత్వ లేదా పోలీసు అధికారులు మాత్రమే అర్హులు. కొత్త నిబంధనల ప్రకారం.. ప్రభుత్వ అధికారుల్లో జాయింట్ సెక్రెటరీ లేదా అంతకంటే ఉన్నత స్థాయివారు, పోలీసు అధికారుల్లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) లేదా అంతకంటే పై స్థాయి అధికారులు మాత్రమే ఆదేశాలను ఇవ్వగలవారు. ఇంతకు ముందు కింది స్థాయి అధికారులు కూడా ఈ ఆదేశాలు ఇవ్వగలిగేవారు. అయితే కేంద్రం ఇప్పుడు వాటిని మరింత కఠినతరం చేయటం గమనార్హం. కేంద్రం ఈ కొత్త రూల్స్‌ను నోటిఫై చేసింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ (ఐటీఆర్)లోని నిబంధన 3(1)(డి) సవరణ అనంతరం కొత్త రూల్స్ నవంబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఆదేశాలు ఏ విధంగా ఉండాలి?

ఈ ఆదేశాలు తప్పనిసరిగా రాతపూర్వకంగా ఉండాలి. ఏ చట్టం లేదా నిబంధన ఆధారంగా ఆ కంటెంట్ తొలగించాలి, అది ఏ విధమైన తప్పుడు కంటెంట్ (ఉదాహరణకు : ద్వేషపూరిత వ్యాఖ్యలు, అబద్ధ సమాచారం మొదలైనవి), ఏ యూఆర్ఎల్ లేదా లింక్‌ను తొలగించాలన్న వివరాలు ఆ ఆదేశాల్లో స్పష్టంగా ఉండాలి. ప్రతి నెలా, ఆ ఆదేశాలు ఇచ్చిన శాఖలోని ఒక సెక్రెటరీ స్థాయి అధికారి ఆ ఆదేశాలను సమీక్షించాలి.

ప్రభుత్వం చెప్తున్నదేమిటి?

అయితే ఈ మార్పులు ఒక స్పష్టతను, జవాబుదారీతనాన్ని, సముచితతను తీసుకొస్తాయని ప్రభుత్వం చెప్తున్నది. కేవలం పెద్ద స్థాయి బాధ్యత కలిగిన అధికారులు మాత్రమే ఇలాంటి నిర్ణయాలు (సోషల్ మీడియా కంటెంట్ కట్టడికి సంబంధించి) తీసుకోగలుగుతారని అంటున్నది. డీప్‌ఫేక్ వీడియోలు, ఫేక్‌న్యూస్, ఆన్‌లైన్ మోసాలు వంటి సమస్యలను అరికట్ట డంలో తాజా మార్పులు సహాయప డుతాయని ప్రభుత్వం చెప్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోలు, ఆడి యోలు పెరుగుతున్నాయనీ, వీటిని కట్టడి చేసేం దుకే తాజా మార్పులని కేంద్రం చెప్తున్నది. వీటిని ఉపయోగించి ప్రైవసీ ఉల్లంఘన, తప్పుడు రాజకీయ లేదా వార్తల ప్రచారం, మోసం చేస్తూ జరుగుతోన్న డబ్బు దోపిడీకి అడ్డుకట్ట వేయొచ్చని వాదిస్తున్నది.

మార్పులపై మేధావుల నుంచి ఆందోళనలు

అయితే డిజిటల్ హక్కుల కార్యకర్తలు, న్యాయ నిపుణులు, విమర్శకుల వాదన మాత్రం ఇంకోలా ఉన్నది. ఈ విధానం అస్పష్టంగా ఉన్నదనీ, దుర్వినియోగానికి అవకాశం ఉన్నదని వారు అంటున్నారు. ప్రజలతో, సంబంధిత వర్గాలను సంప్రదించకుండా ఈ సవరణలు చేశారని వారు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాలను సమీక్షించేవారు కూడా అదే శాఖలోని అధికారులు కావడం వలన స్వతంత్ర పర్యవేక్షణ ఉండదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన గురించి వార్తలు, వీడియోలను తొలగించడానికి రైల్వే అధికారులు సహయోగ్ పోర్టల్‌ను దుర్వినియోగం చేశారని వారు ఉదహరిస్తున్నారు. ఈ మార్పులు 'సహయోగ్ పోర్టల్'ను మరింత బలపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏమిటీ ఈ సహయోగ్ పోర్టల్?


సహయోగ్ పోర్టల్ అనేది భారత ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం. దీని ద్వారా ప్రభుత్వ శాఖలు, పోలీస్ శాఖలు లేదా ఇతర అధికార సంస్థలు సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్లలోని కంటెంట్‌ను తొలగించాలని ఆదేశాలు పంపగలవు. ఏదైనా శాఖ లేదా అధికారి ఒక పోస్ట్ లేదా వెబ్‌పేజీ చట్టవిరుద్ధమని భావిస్తే.. వారు సహయోగ్ పోర్టల్ ద్వారా ఆ కంటెంట్ గురించి వివరాలు నమోదు చేస్తారు. ఆ ఆదేశం నేరుగా సోషల్ మీడియా కంపెనీలకు వెళ్తుంది. ఆ కంపెనీలు ఆ కంటెంట్‌ను తొలగించటం, చర్యలు తీసుకోవటం వంటివి చేయాలి. అయితే ఈ సహయోగ్ పోర్టల్‌పై చాలా విమర్శలు ఉన్నాయి. ఇది ప్రభుత్వానికి ఎక్కువ అధికారాన్ని ఇస్తుందనీ, పారదర్శకత లేకుండా కంటెంట్ తొలగించడానికి ఉపయోగ పడుతుందనీ, స్వేచ్ఛా భావవ్యక్తీకరణకు ముప్పు తెస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఎక్స్ ఈ పోర్టల్‌పై కర్నాటక హైకోర్టులో కేసు వేసింది. అది తమ స్వేచ్ఛను, పారదర్శకతను ఉల్లంఘిస్తుందని వాదించింది. కానీ హైకోర్టు సదరు పిటిషన్‌ను తిరస్కరించింది. ఇప్పుడు ఎక్స్ కంపెనీ సుప్రీం కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నది.

నిరుద్యోగుల పోరాటాలకు ఎర్రజెండా అండ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

ఎక్కడ పోరాటాలు జరిగినా ఎర్రజెండా అండగా ఉంటుందనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో విడుదలైన తెలంగాణ నిరుద్యోగ బాకీ కార్డ్ ఆవిష్కరణ కేవలం ఆరంభం మాత్రమేననీ, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి యువత తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అందుకే గ్యారంటీ కార్డులు కాస్తా బాకీ కార్డులు అవుతున్నాయని ఎద్దేవా చేశారు. శుక్రవారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో నిర్వహించిన 'కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు' ఆవిష్కరణ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ ఆర్. కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు.



ఇచ్చిన మాట నిలుపుకో:హరీశ్

హరీశ్‌రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నాయని అన్నారు. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేశాడని చెప్పారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో అశోక్‌నగర్, సరూర్‌నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారని వివరించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారనీ, మోసం చేసారని ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిడాన్ని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ అని జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్టు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్ అని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేశారనీ, కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె అని పిలుపునిచ్చారు.

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేయాలనీ, ఈ నిరుద్యోగ జేఏసీ ఇక్కడితో ఆగిపోవద్దని సూచించారు. ప్రత్యక్ష పోరాటంలో మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజా ఉద్యమాలతోనే, పోరాటాలతోనే ప్రభుత్వం మెడలు వంచడం సాధ్యం అవుతుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో ఎవరైనా బాకీ ఎగ్గొట్టితే నలుగురిలోకి గుంజుతామన్నారు. ఈ కాంగ్రెస్ నిరుద్యోగ బాకీకార్డును గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని అన్నారు.

గిరిజన స్కూళ్లలో సంఘ్ ఎజెండా

ఆరెస్సెస్ సిద్ధాంతాలను ప్రతిబింబించే అంశంపై చర్చా పోటీలు

వివాదాస్పదంగా మారిన 'నెస్ట్స్' ఆదేశాలు

తప్పుబడుతున్న విద్యావేత్తలు, మేధావులు



న్యూఢిల్లీ : దేశంలో విద్య కాషాయీకరణే లక్ష్యంగా పెట్టుకున్న మోడీ సర్కారు ఆటువైపుగా చర్యలు తీసుకుంటున్నది. ఇందుకు అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్నీ విడిచిపెట్టడం లేదు. దేశంలో మత మౌఢ్యంతో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టే స్వభావమున్నదిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ మాతృ సంస్థ సంఘ్ ఎజెండాను అమలు చేయడంలో మోడీ సర్కారు లోతుగా పని చేస్తున్నది. ప్రభుత్వ గిరిజన స్కూళ్లలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామమే ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. సంఘ్ ఎజెండాకు దగ్గరగా ఉండే ఓ అంశంపై గిరిజన విద్యార్థుల వసతి పాఠశాల (ఈఎంఆర్ఎస్)ల్లో పోటీలు నిర్వహించాలంటూ ఆదేశాలు వచ్చాయి. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (నెస్ట్స్) సంస్థ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. ఇప్పుడు ఈ ఆదేశాలు వివాదంగా మారాయి. సదరు అంశం ఆరెస్సెస్ ఆలోచనలకు దగ్గరి సంబంధాన్ని కలిగి ఉన్నదనీ, సంఘ్ ఎజెండా అమలు లక్ష్యంగా నెస్ట్స్ వ్యవహరి స్తున్నదని మేధావులు, విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు.

ఆ అంశం ఏమిటి?

నెస్ట్స్ అనే సంస్థ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద పని చేస్తుంది. ఇది దేశవ్యాప్తంగా 400కు పైగా ఈఎంఆర్ఎస్ పాఠశాలలను నడిపిస్తోంది. ఈ సంస్థ ఇచ్చిన అంశం 'ఆధునిక విద్య భారతీయ స్వదేశీ జ్ఞాన వ్యవస్థలను బలహీనపరుస్తోంది'. ఈ అంశంపై చర్చా పోటీల్లో (డిబేట్) విద్యార్థులు పాల్గొనా లంటూ నెస్ట్స్ నుంచి ఆదేశాలు వచ్చాయి. 9–12వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొం టారు. ఈఎంఆర్ఎస్ నేషనల్ కల్చరల్ అండ్ లిటరరీ ఫెస్ట్, కళా ఉత్సవ్ 2025 కార్యక్రమాల్లో భాగంగా దీనిని నిర్వహించ నున్నారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఈ పోటీలు ఉంటాయి.

'విద్యార్థుల్లో తప్పుడు భావనలు తీసుకొచ్చే యత్నాలు'

పోటీలకు ఎంచుకున్న అంశమే సంకుచితమైందనీ, ఆధునిక విద్య భారతీయ సాంప్రదాయ జ్ఞానానికి వ్యతిరేకమంటూ విద్యార్థులలో తప్పుడు భావనను తీసుకొచ్చే ప్రయత్నాలు తాజా చర్య ద్వారా జరుగుతున్నాయని విద్యావేత్తలు, మేధావులు ఆరోపిస్తున్నారు. "ఈ అంశం తప్పుడు సందేశాన్ని ఇస్తుంది. స్వదేశీ జ్ఞానాన్ని చాలా సార్లు బ్రాహ్మణీయ (వేద) సంప్రదాయం ద్వారానే అర్థం చేసుకుంటారు. అయితే అది బహుళ వర్గాలను విద్యకు దూరం చేసింది. ఆధునిక విద్య మంచిదే. అది మత మూఢనమ్మకాలను, అనవసర ఆచారాలను సరిదిద్దుతుంది" జేఎన్‌యూ ప్రొఫెసర్ వై.ఎస్ ఎలోనె చెప్పారు. "ఆధునిక విద్య శాస్త్రీయత, నాగరికతను ప్రోత్సహిస్తుంది. కానీ ఆరెస్సెస్ వంటి సంస్థలు శాస్త్రీయ ఆలోచన కన్నా మూఢనమ్మకాల్ని ప్రోత్సహిస్తాయి" అని ఓ మాజీ వైస్ ఛాన్సలర్ అభిప్రాయపడ్డారు. ఈ ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మేధావులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టే చర్యలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించేలా ఉండాలి తప్పితే.. ఓ సంస్థ ఎజెండాను వారిపై రుద్దాలనే ప్రయత్నం దేశానికి శ్రేయస్కరం కాదని సూచిస్తున్నారు.

ఎన్‌సీకి మూడు, బీజేపీకి ఒకటి

- జమ్మూకాశ్మీర్‌లో రాజ్యసభ ఎన్నికల ఫలితాలు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) మూడు స్థానాల్లో విజయం సాధించింది. ఆశ్చర్యకరంగా బీజేపీ ఒక్క స్థానంలో విజయం సాధించింది. బీజేపీ విజయాన్ని ఆ పార్టీ నాయకులు కూడా ఊహించలేదు. 88 మంది సభ్యులు ఉన్న జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలోకి బీజేపీకి 28 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయితే శుక్రవారం ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి, ఆ పార్టీ జమ్మూకాశ్మీర్ అధ్యక్షులు సత్పల్ శర్మకు 32 ఓట్లు రావడం విశేషం. క్రాస్ ఓటింగ్‌తోనే సత్పల్ శర్మ విజయం సాధించారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. అయితే తమ ఎమ్మెల్యేలంతా తమ అభ్యర్థులకే ఓటు వేశారని, ప్రతీ పోలింగ్ స్లిప్‌ను మా ఏజెంట్ చూశారని తెలిపారు. బీజేపీకి నాలుగు ఓట్లు అదనంగా ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్‌లో 2021 ఫిబ్రవరి నుంచి నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటికి శ్రీనగర్‌లోని అసెంబ్లీ కాంప్లెక్స్‌లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు వరకూ ఎన్నికలు నిర్వహించారు. కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఫలితాలను ప్రకటించారు. ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకాశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతం ప్రకటించిన తరువాత జరిగిన తొలి రాజ్యసభ ఎన్నికలు కావడంతో వీటికి ప్రాధాన్యత ఏర్పడింది.

వాటాల పంపకాలు కుదరట్లేదు

- అందుకే తుపాకులు పెట్టి డీల్
- పంపకాల్లో సీఎం, మంత్రులు, అధికారుల మధ్య విభేదాలు : బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సీఎం– మంత్రులు, అధికారులు–మంత్రుల మధ్య వాటాల పంపకాలు కుదరడం లేదనీ, అందుకే వారి మధ్య విభేదాలు వస్తున్నాయనీ, తుపాకులు పెట్టి మరీ డీల్ చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సుమంత్‌కు తుపాకీ ఎక్కడిది? ఆయన్ను ఎందుకు అరెస్టు చేయలేదు? ఎవరు అడ్డు తగులుతున్నారు? అరెస్టును అడ్డుకునే వారిపై పోలీసులు ఎందుకు కేసు పెట్టలేదు? దీపావళికి సీఎంను కలిసి మాట్లాడుకుంటే కేసులు మాఫీ చేస్తారా? ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య ఆధిపత్య పోరు భరించలేక ఓ ఐఏఎస్ అధికారి రాజీనామా చేశారని ఆరోపించారు. ఆయన రాజీనామాపై సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాటాల పంపకాల కోసమే క్యాబినెట్ సమావేశాలు పెడుతున్నారని ఆరోపించారు. వాటాల పంపకాల్లో మంత్రులు కూడా బలిపశువులు అవుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా, హోంశాఖలకు మంత్రులు లేకపోవడంతో ఆ రెండు వ్యవస్థలూ అధోగతిపాలు అవుతున్నాయనీ, లా అండ్ ఆర్డర్ గతి తప్పిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందట్లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం తమ పార్టీ పోరాటం చేయబోతుందన్నారు.

స్పీకర్‌తో హర్యానా ఎమ్మెల్యేల భేటీ

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో హర్యానా ఎమ్మెల్యేలు, అధికారులు భేటీ అయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు, పంచాయతీ రాజ్ వ్యవస్థపై అధ్యయనానికి హైదరాబాద్‌కు వచ్చినట్టు తెలిపారు. ఎమ్మెల్యేలు, అధికారులతో కూడిన కమిటీ చైర్మెన్ వినోద్ భయాన్, సభ్యులు ఘనశ్యామ్ షరాఫ్, కులదీప్ వత్స్, తెలంగాణ శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు ఉన్నారు.

నేడు డీఈవోలతో విద్యాశాఖ కార్యదర్శి సమావేశం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)లతో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా శనివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో సమావేశం నిర్వహించనున్నారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్, అదనపు సంచాలకులు, సంయుక్త సంచాలకులు, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొంటారు. యూడైస్ వివరాలు, బడిబయట ఉన్న పిల్లల వివరాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి అమల వుతున్న ఎఫ్ఆర్ఎస్, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఎన్ఈపీ–2020 వంటి అంశాలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తారని తెలిసింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అనే అంశం పైనా చర్చి స్తారు. పదో తరగతి విద్యార్థుల సిలబస్, వార్షిక పరీక్షల్లో అనుసరించాల్సిన చర్యలు, ఉత్తీర్ణత పెంపు వంటి వాటిపైనా దృష్టిసారిస్తారు.

BHASKAR PHARMACY COLLEGE (BPCP)
(Sponsored by J.B. Educational Society)
(Approved by PCI New Delhi, Affiliated to JNTUH, Hyderabad)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R.District, Hyderabad-500 075.
Website: www.bpc.edu.in Ph: 6304042130.

SPOT ADMISSION TGEAPCET (B) - 2025

Eligible Candidates who have not taken admission anywhere so far seeking admission in to 1st year in **B.Pharm / Pharm.D** branches can attend Spot Admission with all the original certificates on **27-10-2025** at 10.00 A.M. in the college campus. Selected candidates, have to pay Rs.65,000/- & 80,000/- respectively + Admission Fee + Processing fee of Rs. 1300/- for TGEAPCET qualfied students and Rs. 2,100/- for non-qualified students has to be paid as per the guidelines of the Convener, TGEAPCET-2025.
Note: Fee Reimbursement is not applicable for spot admissions.
Sd/-PRINCIPAL

BHASKAR PHARMACY COLLEGE (BSKP1)
(Sponsored by J.B. Educational Society)
(Approved by PCI, AICTE & Affiliated to JNTUH)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R.District, Hyderabad-500 075.
Website: www.bpc.edu.in Ph: 08413-235027, 6304042130.

B.Category Admissions to M.Pharmacy & Pharm.D (PB) Courses

Applications are invited for **B-Category** seats for the Academic Year 2025-26 for **M.Pharmacy Pharmceutics, Pharmacology & Pharm.D (BP)** Courses. Apply in the prescribed format available at website: **www.bpc.edu.in** along with a Demand Draft/ Cash for Rs.1000/- drawn in favour of "Principal BPC" as applicable and payable at Hyderabad towards Registration Fee (Non-Refundable) and Xerox copies of relevant certificates on or before **04-11-2025** to the College office at the above address. Admissions will be made as per the rules and regulations of Telangana State Government.
Sd/-SECRETARY

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ.రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును
నెం.వ్రైసి.ఇ-వేలం/హెవైదీ/2025-26
తేదీ.24.10.2025
PUB/1346

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లో ఇతర స్టాటిక్ సర్వీస్ మరియు పార్కింగ్ కేటగిరీ ద్వారా వాణిజ్య ప్రచార కాంట్రాక్టుల కేటాయింపు.
ఇ-వేలం షెడ్యూల్ క్రింద ఇవ్వబడింది.

క్ర. సం.	కెటగిరి	కేటలాగ్ నెం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ తేది	వేలం ప్రారంభ తేది
1	MSS-HYB-ALW-STGen-100-25-1 (ఇతర–స్టాటిక్–సర్వీసెస్–స్టాటిక్ జనరల్):	HYB-MSS-GEN-02	అల్వాల్ హాల్ట్ స్టేషన్ యొక్క సర్కులేటింగ్ ఏరియాలో చాట్ స్టాల్/ డ్రైవ్ ఇన్‌లతో కూడిన ఫుడ్ ట్రక్కులు/జ్యూస్ బార్.	06.11.25	11:00	11.30
2	MSS-HYB-SFX-STGen-97-25-1 (ఇతర–స్టాటిక్–సర్వీసెస్–స్టాటిక్ జనరల్):	HYB-MSS-GEN-02	సఫిల్‌గూడ హాల్ట్ స్టేషన్ యొక్క సర్కులేటింగ్ ఏరియాలో చాట్ స్టాల్/ డ్రైవ్ ఇన్‌లతో కూడిన ఫుడ్ ట్రక్కులు/జ్యూస్ బార్.	06.11.25	11.10	11.40
3	MSS-HYB-KRNT-STGen-100-25-1 (ఇతర–స్టాటిక్–సర్వీసెస్–స్టాటిక్ జనరల్):	HYB-MSS-GEN-02	కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ యొక్క సర్కులేటింగ్ ఏరియాలో చాట్ స్టాల్/డ్రైవ్ ఇన్‌లతో కూడిన ఫుడ్ ట్రక్కులు/ జ్యూస్ బార్.	06.10.25	11.20	11.50
4	పార్కింగ్	HYB-PRKG-0046	04 స్టేషన్లలో అనగా మిర్జాపల్లి, గద్వాల్, అక్కన్నపేట, గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్లలో పార్కింగ్ స్థలాల అవార్డు	07.11.25	10:00	11:00
5	పార్కింగ్	HYB-PRKG-0047	గద్వాల్ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ స్థలం అవార్డు	12.11.25	10:00	10:30

A1697 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
సూర్యారావుపేట బ్రాంచి
29-19-78, కాళేశ్వరరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-520002.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

Notice of sale under Rule 6(2), 8(6) & 8(9) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, సూర్యారావుపేట బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయదానికి.

ఈ వేలం తేది మరియు సమయం: 19-11-2025, ఉ.11.00 గం. నుండి సా.05.00 గం. వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 03.11.2025 నుండి 18.11.2025 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.05.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 03.11.2025 నుండి 18.11.2025 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 05.00 గం. వరకు

ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 19-11-2025

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా: దరఖాస్తుదారు: **శ్రీ బోయపాటి సుప్రజిత్,** తండ్రి: శ్రీ బి. ప్రశాంత్ కుమార్, 4-74, గవర్నమెంట్ స్కూల్ రోడ్డు, పెద్ద అవుటుపల్లి (గ్రామం) & (పి.ఓ), ఉంగుటూరు (మండలం), కృష్ణాజిల్లా, పిన్-521286. **సహ-దరఖాస్తుదారు/హామీదారు: 1. శ్రీ బోయపాటి ప్రశాంత్ కుమార్,** తండ్రి: శ్రీ బి. బాల స్వామి, 4-74, గవర్నమెంట్ స్కూల్ రోడ్డు, పెద్ద అవుటుపల్లి (గ్రామం) & (పి.ఓ), ఉంగుటూరు (మండలం), కృష్ణాజిల్లా, పిన్-521286. **2. శ్రీ బోయపాటి ప్రశాంత్ కుమార్,** తండ్రి: శ్రీ బి. బాల స్వామి, ఫ్లాట్ నెం. 407, శ్రీనివాస అపార్ట్‌మెంట్, క్రీక్ ప్లానెట్స్ స్కూల్ వెనుక, హబీబ్‌నగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది. 23-10-2025 నాటికి రూ. 74,57,737/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు

స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెద అవుటుపల్లి గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం.137, సబ్ డివిజన్ నెం.137/2, సమీప డోర్ నెం. 4-51 లో గల స్థిరాస్తి (ఖాళీ స్థలం) వివరాలు. (విస్తీర్ణం: 532.4 చదరపు గజాలు లేదా 445.150 చదరపు మీటర్లు), **స్థలం హద్దులు: తూర్పు:** వేగా సుబ్బయ్య గారి ఆస్తి, **దక్షిణం:** కేతినేని కిరణ్ గారి ఆస్తి, **పడమర:** వేగా సుబ్బయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి రోడ్డు.

ఆస్తి పై తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వు ధర: రూ. 43,11,000/-
ధరావత్తు : రూ. 4,31,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-
ప్రాపర్టీ ఐడి.నెం: IDIB6952278266	

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)
బిడ్డరు దారులు సంబంధిత ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.8291220220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు **support.baanknet@psballiance.com** కు ఇమెయిల్‌లో సంప్రదించగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://baanknet.com** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB Alliance Pvt. Ltd.** ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: 8291220220.
బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ **https://baanknet.com** నందు సంప్రదించగలరు.
తేది: 24.10.2025 అధీకృత అధికారి, సెల్: 9912223838
ప్రదేశము: విజయవాడ ఇండియన్ బ్యాంక్

pnb Housing Finance Limited Ghar Ki Baat
రిజిష్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె జి మార్గ్, న్యూ ఢిల్లీ-110001
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
హైదరాబాద్ బ్రాంచ్: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, హార్లీ డేవిడ్సన్ షోరూం ఎదురుగా, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500043.

తెలియనిదికి సవరించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకమీదట "చట్టం"గా పేర్కొనబడును) యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట పిఎన్‌బిహెచ్‌ఎఫ్ఎల్‌గా పేర్కొనబడును) జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా ఆర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-పర్ఫార్మింగ్ (ఎన్‌పిఏ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. [illegible]

రుణ ఖాతా నెం.లు	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(ల) పేరు/ చిరునామా	హామీదారుల పేరు & చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తులు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
NHL/UPL/0221 /859806, ఉప్పల్	శ్రీ చిల్లువేరు రాజమౌళి తండ్రి మల్లయ్య ఇంటి నెం. 16 42, శ్రీ హోమ్స్, అల్కాస్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500058. శ్రీమతి చెన్న సుచరిత భర్త చిల్లువేరు రాజమౌళి ఇంటి నం.16 42, శ్రీ హోమ్స్, అల్కాస్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500058. రెండో ఇక్కడ అందుబాటులో ఉన్నాయి: ఫ్లాట్ నెం.12, రఘు హోమ్స్ కాలనీ, నాదర్‌గుల్ గ్రామము, బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500070. మెస్సర్స్ సాయి బాలాజీ సిల్క్స్ ప్రతినిధి దాని ఏకైక యజమాని శ్రీ రాజమౌళి సాయి బాలాజీ సిల్క్స్, సి 830, షాప్ నెం.3 మరియు 4, ఎన్‌జీఓ కాలనీ, వనస్థలిపురం, హయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-501505.	వర్తించదు	ఫ్లాట్ నెం.12లో కొత్తగా నిర్మించిన ఇంటి భాగం, 200 చదరపు గజాలు, 167.23 చదరపు మీటర్లకు సమానం, 550 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం, ఆర్.సి.సి. రూఫ్‌తోటి సర్వే నెం.311/1లో రఘు హోమ్స్ కాలనీ, అదర్స్ ఏరియా, నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం), రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగరపంచాయత్ కింద, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్, ఎస్.ఆర్.ఓ. వద్ద రిజిస్ట్రేషన్, మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.11, దక్షిణం: ఫ్లాట్ నెం.13, తూర్పు: 25' వెడల్పు రోడ్డుబీ పశ్చిమం: ఫ్లాట్ నెం.20 మరియు 19	10-10-2025	రూ॥ 34,61,096.04/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై ఒక్క వేల తొంభై ఆరు రూపాయల నాలు పైసలు మాత్రమే)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 25-10-2025
అధీకృత అధికారి, (మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Scanned with OKEN Scanner